క్లుప్తంగా

దేవాలయాభివృద్ధికి కృషి చేస్తా

సినీనటుడు టార్జన్



ఆలయాన్ని సందర్శించిన నటుడు టార్జన్

షాద్‌నగర్: పురాతనమైన వేంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సినీనటుడు టార్జన్ హామీ ఇచ్చారు. గురువారం ఫరూఖ్‌నగర్‌లోని వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నటుడు టార్జన్ అలియాస్ లక్ష్మినారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా టార్జన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఎంతో మహిమ కలిగిన వేంకటేశ్వరస్వామి దేవాలయానికి ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్, భూపాల్ నటుడు టార్జన్‌ను ఘనంగా సన్మానించారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మొయినాబాద్‌రూరల్: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకుడు సామ రవీందర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ నిధులతో గురువారం అమ్డాపూర్ గ్రామంలో సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంతయ్య, నాయకులు మంగళి అంతయ్య, మాజీ సర్పంచ్ సిద్ధయ్య, వెంకట్‌రెడ్డి, రక్షమైసమ్మ ఆలయ పూజారి అంజన్‌శాస్త్రి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

నందిగామ: ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ అన్నారు. మండల కేంద్రమైన నందిగామ నుంచి బైపాస్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారి వాహనాల రాకపోకలు ఇబ్బందిగా మారడంతో మాజీ ఎంపీటీసీ కృష్ణ స్పందించారు. తన సొంత ఖర్చులు రూ.1లక్ష వ్యయంతో రోడ్డుపై ఏర్పడిన గోతులను పూడ్చివేసేందుకు గురువారం ట్రాక్టర్లతో మట్టిని తరలించే పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రమేశ్, రాములు, శ్రీకాంత్, జంగయ్య, రాజు పాల్గొన్నారు.

స్నేహితులకు చేయూత

కేశంపేట: మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1994–95 విద్యా సంవత్సరంలో పదో తరగతి కలిసి చదివిన తోటి మిత్రుడు మంగళిగూడ గ్రామానికి చెందిన శ్రీశైలం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఆస్పత్రికి తరలించగా కాలికి శస్త్రచికిత్స నిర్వహించారు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు గురువారం రూ.15వేల ఆర్థికసాయం అందించారు. అదేవిధంగా కొత్తపేట గ్రామంలో తోటి మిత్రురాలు నర్సమ్మ ఇంటి నిర్మాణానికి రూ.30వేల ఆర్థికసాయం అందించారు. ఆయా కార్యక్రమాల్లో అంజయ్య, శేఖర్, శ్రీనివాసులు, బాలరాజ్, నర్సింహ్మ, సురేశ్ పాల్గొన్నారు.

యాదయ్య కొందరికే ఎమ్మెల్యే.. అందరికి కాదు

మాజీ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి

శంకర్‌పల్లి: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కొందరికే ఎమ్మెల్యేగా పనిచేస్తున్నాడని, ఏనాడు అందరికీ ఎమ్మెల్యేగా పనిచేయలేదని ప్రస్తుత మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. గురువారం బాధ్యతల నుంచి తప్పుకున్న తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తన ఐదేళ్ల కాలంలో మండలానికి సుమారు రూ.40కోట్ల(మండల పరిషత్, రూర్బన్, ఎన్ఆర్ఈజీఎస్) నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేశానన్నారు. ఇవన్నీ కేవలం అప్పటి ఎంపీ రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ సహకారంతో తెచ్చుకున్నవని, అదే ఎమ్మెల్యే యాదయ్య సహకరించి ఉంటే మరింత అభివృద్ధి జరిగేదని విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తన పార్టీలోని నాయకులను వర్గాలుగా విభజించి, తనవారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందన్నారు. పదవిలో ఉన్న లేకున్నా ప్రజాసేవ చేస్తానని స్పష్టం చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

షాద్‌నగర్: ఐటీఐలో ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు షాద్‌నగర్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కమిషనర్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రెనింగ్ శాఖా ఆదేశాల మేరకు ఆగస్టు 2024 సెషన్ కోసం ఎన్‌సీవీటీ ప్యాట్రన్ కింద వివిధ ట్రేడ్‌లలో శిక్షణ పొందేందుకు విద్యార్థుల నుంచి రెండో విడత దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీవరకు చివరితేదీ అని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆదర్శప్రాయుడు దొడ్డి కొమురయ్య



చేవెళ్లలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకులు



షాబాద్‌లో నివాళులర్పిస్తున్న కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు తదితరులు

షాబాద్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ హక్కుల సాధనకు విశేష కృషి చేసిన దొడ్డి కొమురయ్య అందరికీ ఆదర్శమని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు నర్సింలు, మండల అధ్యక్షుడు మద్దూరు పాండు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో కురుమ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరులో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మద్దూరు మల్లేశ్, ఉపాధ్యక్షులు క్యామ నారాయణ, బండ కృష్ణ, యూత్ అధ్యక్షుడు మహేందర్, ఉపాధ్యక్షులు యాదయ్య, మీసాల వెంకటయ్య, కార్యదర్శి శివకుమార్, రాజు, నరేందర్ తదితరులు ఉన్నారు.

చేవెళ్లలో..

చేవెళ్ల: భూమి, భుక్తి, తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరుడు దొడ్డి కొమురయ్య అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతిలో గురువారం ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ పార్టీల నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి వేరువేరుగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్లలో కురమ సంఘం నియోజకవర్గ సంక్షేమ భవన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట కురుమ సంఘం నాయకులు సదానందం, కసిరే వెంకటేశ్, ప్రభాకర్, శ్రీనివాస్, కుమార్, టేకుపల్లి శ్రీను, మల్లేశ్, వెంకటేశ్, పాండు, నర్సింలు, కాంగ్రెస్ నాయకులు పెంటయ్యగౌడ్, రాములు, శ్రీనివాస్‌గౌడ్, గంగి యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు కర్నె శివప్రసాద్, శంకర్, సీపీఐ నాయకులు రామస్వామి, ప్రభులింగం, సత్తిరెడ్డి, సీపీఎం నాయకులు అల్లి దేవేందర్, బీజేపీ నాయకులు అనంత్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వైభవ్‌రెడ్డి, సామ మానిక్యరెడ్డి, శ్రీనివాస్, జయసింహరెడ్డి, చాకలి శ్రీనివాస్, ఇంద్రాసేనారెడ్డి, అభిషేక్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

సమాజ సేవకు విరమణ లేదు

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్‌రూరల్: పదవికే విరమణ కానీ ప్రజల సేవకు కాదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సంధ్య ఆధ్వర్యంలో ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ పాలకవర్గమైన మాజీ ఎంపీపీ నక్షత్రం జేవంతు, మాజీ వైస్ ఎంపీపీ మమత, మాజీ ఎంపీటీసీలను ఆయన సన్మానించారు. అనంతరం ఆయన ఐదు సంవత్సరాల పాటు పార్టీలకతీతంగా పని చేసినందుకు వారిని అభినందించారు. మాజీ ఎంపీపీ నక్షత్రం జేవంతు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కోసం మండల అధికారులు, ఎంపీటీసీలు కలిసి సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఐదు సంవత్సరాల పాటు గ్రామాల అభివృద్ధి కోసం తనవంతు సాయశక్తుల కృషి చేయడం జరిగిందన్నారు. అధికారులు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి సహకరించారని తెలిపారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి సంజయ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్, మండల సూపరెండెంటెంట్ సులోచన, అకౌంటెంట్ రవీందర్, మండల కార్యాలయ సిబ్బంది లక్ష్మి, పాండు, శ్రీకాంత్, సరిత, మాజీ ఎంపీటీసీలు మోర శ్రీనివాస్, అర్చనయాదయ్య, సుజాతరాజు, అర్జున్, అంజయ్య, రవీందర్‌రెడ్డి, మల్లేశ్, రాంరెడ్డి, అనసూయ, ప్రభావతిగణేశ్‌రెడ్డి, వ్యవసాయాధికారిణి రాగమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయాలతోనే పాలన సాగుతుంది

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గు: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజల అభిప్రాయం మేరకే పాలన సాగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ పథకాలపై కొందుర్గు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల రైతులు మాట్లాడుతూ.. రైతుకు ఎంత ఎక్కువ భూమి ఉన్నా పది ఎకరాల వరకు మాత్రమే రైతుబంధు అందించాలని తెలిపారు. పంటలు సాగుచేసే రైతులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయే సమయంలో మిగులు బడ్జెట్ ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి తీసుకెళ్లిందని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం విడతల వారీగా మాఫీ చేసి రైతుల అప్పులకు వడ్డీ కూడా కట్టలేని దుస్థితి తలెత్తేలా చేసిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఏకకాలంలో 72 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ అయ్యాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొందుర్గు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ల్యాబ్ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, సహకార సంఘం జిల్లా అధికారులు నాగలింగాచారి, సరస్వతి, అబ్దుల్‌ఖాదర్, కొందుర్గు పీఏసీఎస్ సీఈఓ మహిమూద్ శరీఫ్, నవీన్, కాంగ్రెస్ కొందుర్గు, చౌదరిగూడ మండలాల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాజు, నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి సమష్టి కృషి అవసరం

ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ అలోక్ అగర్వాల్



మాట్లాడుతున్న డాక్టర్ అలోక్ అగర్వాల్

షాద్‌నగర్: సమాజాభివృద్ధికి అందరూ కృషి చేయాలని ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ అలోక్ అగర్వాల్ అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో గల వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో సామాజిక సేవా కార్యక్రమాలు, విద్యార్థులకు ఇస్తున్న శిక్షణ తరగతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలాభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ఉపాధి కల్పన, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వంటి తదితర అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ సుమన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు విద్యా, ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. దీంతో పేదలు ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాభివృద్ధికి డాక్టర్ అలోక్ అగర్వాల్ కృషి చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు శంకర్, జగదీశ్, మురళీ, ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి

షాద్‌నగర్: వసతి గృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ హాస్టల్, కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ప్రత్యేక అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద విద్యార్థులు తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్నారని, వారికి హాస్టల్‌లో మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నియోజకవర్గంలో అన్ని పాఠశాలలను కలిపి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ సముదాయం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లో నెలకొన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నిరంతరం ప్రజా సేవలోనే ఉంటా

జెడ్పీటీసీ తాండ్ర విశాల

కేశంపేట: ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఉన్న ప్రజాప్రతినిధులకు వీడ్కోలు లేదని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలను కొనసాగిస్తానని జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. జెడ్పీటీసీగా పదవీ కాలం ముగిసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో మండల ప్రజల ఆశీస్సులతో జెడ్పీటీసీగా ఎన్నికై అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామిగా నిలిచానన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలకు మరింత దగ్గరగా నిలిచానని ఆమె అన్నారు. పదవి లేకున్న అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పరిష్కరించేదుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

రోశయ్య సేవలు మరువలేనివి

షాద్‌నగర్: మాజీ ముఖ్యమంత్రిగా స్వర్గీయ కొనిజేటి రోశయ్య ప్రజలకు చేసిన సేవలు మరువలేవని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రోశయ్య జయంతిని గురువారం షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రోశయ్య విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, రఘునాయక్, వన్నాడ ప్రకాశ్, యాదగిరియాదవ్ పాల్గొన్నారు.

రాబోయే రోజులు బీఆర్ఎస్‌వే

- నాయకులు పార్టీలు మారినా ఓటర్లు, కార్యకర్తలు మారలేదు
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి



మాట్లాడుతున్న కార్తీక్‌రెడ్డి

చేవెళ్ల: బీఆర్ఎస్ పార్టీ నుంచి కొందరు నాయకులు వారి స్వార్థాల కోసం పార్టీలు మారుతున్నారని, వారి వెంట ఓటర్లు కాని, పార్టీ కార్యకర్తలు కాని మారటం లేదనే విషయాలను ఎంపీ ఎన్నికలలో ప్రజలు నిరూపించారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఆర్ ఫామ్ హౌస్‌లో గురువారం నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, పట్నం అవినాశ్‌రెడ్డి, గంగిడి శ్రీరాంరెడ్డి, కె.అనంత్‌రెడ్డి, ఎం.బాల్‌రాజ్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండి పదవులు అనుభవించి పార్టీ మారిన నాయకులకు ఎంపీ ఎన్నికల్లో ఓటర్లు ప్రజలు తగిన బుద్ధి చెప్పిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. వారి స్వార్థాల కోసం పార్టీలు మారుతున్న నాయకులకు తగిన గుణపాఠం తప్పదన్నారు. ఇటీవల చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కూడా పార్టీ మారటంపై పలు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి బలమైన కేడర్ ఉందని ఎవరూ అధైర్యపడొద్దని తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆరునెలల కాలంలో ప్రజాపాలన చేయటంలో పూర్తిగా విఫలమైందన్నారు. తాముపార్టీ మారే ప్రసక్తే లేదని అవసరం కూడా లేదన్నారు.

అభివృద్ధికి కృషి చేయాలి

కేసీఆర్ హయాంలో చేవెళ్ల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధి జరగాల్సి ఉందన్నారు. పార్టీలు మారిన నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరాలన్నారు. చేవెళ్ల ప్రాంతంలో అభివృద్ధి పనులు జరిగేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని చెప్పారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్, యాదగిరి, నారాయణ, దశరథ్, శివప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, విజయ్‌కుమార్, మాధవ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కావలి రవీందర్, వెంకటేశ్, నర్సింలు, గణేశ్, వెంకటేశ్, నాగేశ్వర్‌రెడ్డి, మాదవ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



జెడ్పీటీసీ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

కొత్తూరు: బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినట్లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇన్ముల్‌నర్వ గ్రామంలో జేపీదర్గా సమీపంలో గురువారం జెడ్పీటీసీ ఎమ్మె శ్రీలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీతో పాటు మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాజీ జెడ్పీటీసీ దంపతులను శాలువాలతో సన్మానించారు. రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరునెలలు కూడా గడవకముందే ప్రజావ్యతిరేకత రావడం ప్రభుత్వం పాలనతీరుకు అద్దం పడుతోందన్నారు. తనను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించడానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు ఎన్నో కుట్రలు పన్నినట్లు తెలిపారు. అయినా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల ఆశీస్సులతో గెలిచానని, తాను ఎప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉంటానని పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. ఒకవేళ పార్టీ మారితే కచ్చితంగా ఎమ్మెల్సీ పదవీకి రాజీనామా చేసిన తర్వాతనే పార్టీ మారుతానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, శ్రీనివాస్‌గౌడ్, బాలయ్య, ఎమ్మె సత్యనారాయణ, మెండె కృష్ణ, విఠల్‌ముదిరాజ్, రమేశ్, మధుసూదన్‌రావు, నర్సింహగౌడ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధికి సహకరించాలి



టోల్‌కట్ట సమీపంలో గుంతలను సిమెంట్‌తో పూడ్చి వేయిస్తున్న నాయకులు

మొయినాబాద్‌రూరల్: గ్రామాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని పీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్ అన్నారు. గురువారం సతీశ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామం నుంచి ఎత్‌మార్‌పల్లి, తోల్‌కట్ట చౌరస్తా వరకు రహదారిపై ఏర్పడ్డ గుంతలకు మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో గ్రామాల పరిస్థితి నీచంగా మారిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు.

పరీక్ష నిర్వహణలో విద్యాశాఖ విఫలం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్



చేవెళ్లలో విద్యాసంస్థల బంద్‌లో పలు విద్యార్థి సంఘాల నాయకులు

మొయినాబాద్: నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్ర విద్యాశాఖ పూర్తిగా విఫలమైందని అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్ డిమాండ్ చేశారు. ఎన్‌డీఏ పనితీరు, నీట్ పరీక్షలో అక్రమాలు, పేపర్ లీకేజీని వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మొయినాబాద్‌లోని పలు విద్యాసంస్థలను విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు బంద్ చేయించారు. నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ చేసిన వారిపై తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి అరుణ్‌కుమార్, పీడీఎస్‌యూ అధ్యక్షుడు జైపాల్, కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి

షాద్‌నగర్: నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు పవన్ చౌహాన్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ గురువారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కొత్తూరు: నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్ఎస్‌యూఐ, ఇతర విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ పట్టణంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది.

చేవెళ్ల: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పలు విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ప్రభుత్వాలు వెంటనే విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మండల ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకరణ



చేవెళ్ల మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న సుకీర్తి



షాద్‌నగర్: ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్న రామారావు

చేవెళ్ల: స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీ కాలం ముగియటంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఇప్పటికే సర్పంచ్‌ల స్థానంలో మండల అధికారులు ప్రత్యేకాధికారులుగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం మండల పరిషత్ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీల పదవీకాలం కూడా ముగిసింది. దీంతో ప్రభుత్వం మండలాలకు ప్రత్యేకాధికారులను నియమించింది. ఇందులో భాగంగా గురువారం చేవెళ్ల మండల ప్రత్యేకాధికారిగా జిల్లా ఫిషరీశ్ (మత్స్యశాఖ)అధికారిణిగా సుకీర్తిని నియమించారు. ఈ సందర్భంగా ఆమె చేవెళ్లలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు ఎంపీడీఓ హిమబిందూ, మండల అధికారులు, సిబ్బంది స్వాగతం తెలిపారు.

కేశంపేట ప్రత్యేక అధికారిగా రాజరాత్నం

కేశంపేట: కేశంపేట మండల ప్రత్యేక అధికారిగా ఏడీఏ రాజరాత్నం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులు

కొందుర్గు: కొందుర్గు మండల ప్రత్యేకాధికారిగా జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, జిల్లేడ్ చౌదరిగూడ మండల ప్రత్యేకాధికారిగా డీఐఈఓ ఎంక్యానాయక్ నియమితులయ్యారు. గురువారం వారు పదవీ బాధ్యతలు తీసుకున్నారు.

కొత్తూరు ప్రత్యేకాధికారిణిగా లీనా..

కొత్తూరు: కొత్తూరు మండల ప్రత్యేకాధికారిణిగా రాజేంద్రనగర్ ఏడీఏ లీనా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆమె కార్యాలయంలో పలువురు అధికారులతో సమావేశమయ్యారు. మండలంలో ఉన్న గ్రామ పంచాయతీల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ ప్రత్యేకాధికారిగా విజయ్‌కుమార్‌రెడ్డి

షాబాద్: షాబాద్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. గురువారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో విజయ్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓ అపర్ణ, ఎంపీఓ హన్మంత్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.

మొయినాబాద్ అధికారిగా సంజయ్‌కుమార్

మొయినాబాద్‌రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ సి.సంజయ్‌కుమార్‌ను మొయినాబాద్ ప్రత్యేక అధికారిగా నియమించారు. ప్రత్యేకాధికారిగా గురువారం మొయినాబాద్ మండల కార్యాలయాన్ని సందర్శించి బాధ్యతలు స్వీకరించారు.

శంకర్‌పల్లి ప్రత్యేకాధికారిణిగా రమాదేవి

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండల ప్రత్యేకాధికారిగా చేవెళ్ల ఏడీఏ రమాదేవి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకయ్య, ఎంపీఓ గీత ఆమెను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు.

ఫరూఖ్‌నగర్ ప్రత్యేక అధికారిగా రామారావు

షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్ మండల ప్రత్యేక అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ డిప్యూటీ డైరక్టర్‌గా పనిచేస్తున్న జే.రామారావును నియమించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు.